# ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి భార్యకు తీవ్ర గాయాలు

●రామాంజనేయపురం శివారులో ప్రమాదం.





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి/ ఆగస్టు 21/ అక్షరం న్యూస్–:

?ములకలపల్లిమండల పరిధిలోని రామాంజనేయపురం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి..

?శంకర్‌రావు తన భార్య రమాదేవితో కలిసి టీవీఎస్ ద్విచక్ర వాహనంపై చాపరాలపల్లి వైపు వెళ్తున్నారు. అదే సమయంలో ఆనందపురం నుంచి ఇటుకల లోడుతో వస్తున్న ట్రాక్టర్ రామాంజనేయపురం గ్రామ శివారుకు చేరుకోగానే వీరి ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది.?ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలపాలైన శంకర్‌రావు ఘటనా స్థలంలోనే మృతి చెందగా, ఆయన భార్య రమాదేవికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే క్షతగాత్రురాలిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ట్రాక్టర్ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం: ఎమ్మెల్యే జారే

●మన ఎమ్మెల్యే - మన బడి

●విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే.






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ ములకలపల్లి /ఆగస్టు 21/ అక్షరం న్యూస్–:

గిరిజన ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని కమలాపురం గ్రామంలో 'నేను సైతం చేయూత విద్యా యాత్ర మన ఎమ్మెల్యే మన బడి' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.?ఈ సందర్భంగా స్థానిక ట్రైబల్ రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన బోరువెల్, అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం పాఠశాలలోని వసతులు, విద్యాబోధనను పరిశీలించారు. విద్యార్థులకు స్వయంగా భోజనం వడ్డించి, వారితో కలిసి తింటూ ఆప్యాయంగా మాట్లాడారు. వారి భవిష్యత్తు లక్ష్యాలపై ఆరా తీస్తూ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్పంచ్ వగ్గెల రాధ, ప్రధానోపాధ్యాయులు చింత బుచ్చిరాములు, వార్డెన్ నాగప్రత్యూష, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంబలాపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మల్లారెడ్డి ఎన్నిక.



కరీంనగర్/శంకరపట్నం/ఆగస్టు 21 / అక్షరం న్యూస్ :-

కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు,మాజీ సర్పంచ్ వడ్లకొండ వెంకటేశం గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో అంబాల్ పూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగాఎ కాంతల మల్లారెడ్డిని ని ఏకగ్రీవంగా సర్పంచ్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు, సింగిల్ విండో డైరెక్టర్లు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ రోహిత్ రాజు





●అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

●ఎన్డీపీఎస్ కేసులపై ప్రత్యేక దృష్టి.. దొంగతనం కేసులు త్వరగా ఛేదించాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట, ఆగస్టు 21: పేకాట, కోడిపందాలు, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం అశ్వారావుపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న ఎస్పీకి పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్ స్వాగతం పలికారు. అనంతరం సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ.. స్టేషన్‌లోని ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌ను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వివిధ సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించి, వారి సమస్యలకు సత్వర న్యాయం అందేలా విధులు నిర్వహించాలని సూచించారు.

### మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు

మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించి చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎన్డీపీఎస్ కేసుల దర్యాప్తుపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

### దొంగతనం కేసులు త్వరగా ఛేదించాలి

స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసుల వివరాలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని, నిందితులను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీకి గురైన ఆస్తి రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.

### సాంకేతికతను సమర్థంగా వినియోగించాలి

సీసీటీఎన్ఎస్ 2.0లో కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. ఈ–సాక్ష్య, నాట్‌గ్రిడ్, గాండీవ వంటి ఆధునిక సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగించుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని ఆదేశించారు.పెట్రోలింగ్, బ్లూకోల్ట్స్ వాహనాలతో నిరంతరం సంచరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్--112కు సమాచారం అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం అందించాలని సూచించారు.స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో పాల్వంచ డీఎస్పీ ఆర్. సతీష్ కుమార్, సీఐ నాగరాజు, ఎస్సైలు యయాతి రాజు, రాజేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకే ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్





●క్యాంటిన్ ఉంది.. సేవలు మాత్రం లేవు.

●ఎవరి ఆధీనంలో ఉంది..? ఎందుకు తెరవడం లేదు..? అధికారుల నిర్లక్ష్యమెందుకు.

భద్రాద్రికొత్తగూడెం/అశ్వారావుపేట/ఆగస్టు 21/అక్షరం న్యూస్: అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ పేరుకే పరిమితమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలో క్యాంటిన్ ఉన్నప్పటికీ రోగులకు, వారి బంధువులకు ఎలాంటి సేవలు అందడం లేదు. దీంతో టీ, టిఫిన్, భోజనం, మంచినీరు వంటి కనీస అవసరాల కోసం సుమారు రెండు కిలోమీటర్ల దూరంలోని అశ్వారావుపేట సెంటర్‌కు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.రోగి వెంట ఉండే కుటుంబ సభ్యులకు క్యాంటిన్ అందుబాటులో లేకపోవడం తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. రోగిని ఆసుపత్రిలో వదిలి చిన్న అవసరానికైనా బయటకు వెళ్లాల్సి వస్తోంది. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసరంగా ఏదైనా అవసరం వచ్చినప్పుడు ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని రోగుల బంధువులు వాపోతున్నారు.

### క్యాంటిన్ ఉన్నదెందుకు..?

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగి వెంట ఒకరు ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. అలాంటి సమయంలో రోగిని వదిలి బయటకు వెళ్లి అవసరమైన వస్తువులు తెచ్చుకోవడం కుటుంబ సభ్యులకు ఇబ్బందిగా మారుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగుల బంధువుల పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోంది.

### క్యాంటిన్ ఎవరి ఆధీనంలో ఉంది..?

ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు ఎవరికీ అప్పగించారు..? ప్రస్తుతం క్యాంటిన్ ఎవరి ఆధీనంలో ఉంది..? బాధ్యతలు తీసుకున్న వారు క్యాంటిన్ ఎందుకు నిర్వహించడం లేదు..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. క్యాంటిన్ నిర్వహణలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.

### రోగులకు తప్పని అవస్థలు

- ఆసుపత్రి ప్రాంగణంలో క్యాంటిన్ ఉన్నా సేవలు అందుబాటులో లేవు
- టీ, టిఫిన్, భోజనం కోసం బయటకు వెళ్లాల్సిన పరిస్థితి
- మంచినీరు, ఇతర చిన్న అవసరాలకూ ఇబ్బందులు
- అశ్వారావుపేట సెంటర్‌కు సుమారు 2 కిలోమీటర్లు వెళ్లాల్సిన దుస్థితి
- రోగిని వదిలి బయటకు వెళ్లాల్సి వస్తున్న బంధువులు
- రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరం

### నిర్వహించకపోతే మరో వారికి ఇవ్వొచ్చుగా..

క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు తీసుకున్న వారు సేవలు అందించని పక్షంలో, నిబంధనల ప్రకారం ప్రత్యామ్నాయంగా మరో మహిళా సంఘానికి లేదా అర్హత ఉన్న వారికి క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు అప్పగించి రోగులకు సేవలు అందుబాటులోకి తీసుకురావచ్చని పలువురు సూచిస్తున్నారు. కానీ క్యాంటిన్‌ను ప్రారంభించకుండా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారో అర్థం కావడం లేదని రోగుల బంధువులు ప్రశ్నిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారు ఎక్కువగా పేద, సామాన్య కుటుంబాలకు చెందినవారే. వారికి ఆసుపత్రిలోనే కనీస సౌకర్యాలు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. క్యాంటిన్ భవనం ఉండి కూడా రోగులు రెండు కిలోమీటర్లు వెళ్లాల్సిన పరిస్థితి కొనసాగడం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది.

### అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు?

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులు ఎక్కువగా పేద, సామాన్య కుటుంబాలకు చెందినవారే. వారికి ఆసుపత్రిలోనే కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్‌ను ఏర్పాటు చేసిన ఉద్దేశం కూడా రోగులు, వారి సహాయకులకు అందుబాటులో ఆహార, పానీయ సౌకర్యాలు కల్పించడమే.అయితే క్యాంటిన్ నిర్వహణలో లేకపోతే దాని వెనుక కారణమేంటి..? నిర్వహణ బాధ్యతలు తీసుకున్న వారు ఎందుకు క్యాంటిన్ తెరవడం లేదు..? నిర్వహించలేని పరిస్థితి ఉంటే ప్రత్యామ్నాయంగా మరొకరికి బాధ్యతలు అప్పగించడంలో అధికారులకు ఎదురవుతున్న ఇబ్బంది ఏమిటి..? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

### అధికారులు వెంటనే స్పందించాలి

ఇందిరా మహిళా శక్తి క్యాంటిన్ నిర్వహణ బాధ్యతలు ఎవరి చేతిలో ఉన్నాయో స్పష్టం చేయడంతో పాటు, వారు ఎందుకు క్యాంటిన్ నిర్వహించడం లేదో అధికారులు పరిశీలించాలని రోగుల బంధువులు కోరుతున్నారు. నిర్వహణ సాధ్యం కాకపోతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి క్యాంటిన్‌ను రోగులు, వారి సహాయకులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తున్నారు.క్యాంటిన్ ఎవరి ఆధీనంలో ఉంది..? ఎందుకు తెరవడం లేదు..? నిర్వహించకపోతే మరో వారికి ఎందుకు అప్పగించడం లేదు..? ఈ ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పి, రోగుల ఇబ్బందులకు వెంటనే పరిష్కారం చూపాల్సిన అవసరం ఉంది.

# రైతులకు ఆధునిక సేద్యంపై శిక్షణ



కరీంనగర్ /శంకరపట్నం/ ఆగస్టు 21/ అక్షరం న్యూస్ :-

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం తాడికల్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణ లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ),వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు ఆర్.పి.ఎల్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కె వి కే జమ్మికుంట శాస్త్రవేత్త విజయ్ మాట్లాడుతూ ఎల్–నినో ప్రభావం,వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ రైతులు అధిక దిగుబడులు పొందవచ్చన్నారు.రైతులు తమ అనుభవానికి శాస్త్రీయ మెలకువలను జోడించి దిగుబడిని పెంచుకోవచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలో పిడి ఆత్మ చత్రు నాయక్,ఏ.డి.ఏ శ్రీధర్,మండల వ్యవసాయ అధికారి వెంకటేష్,తాడికల్ ఫ్యాక్స్ చైర్మన్ కీసర సంపత్, ఏ.ఈ వో లు,ఏ.టీ.ఎం లు రైతులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడి బీటెక్ యువకుడు ఆత్మహత్య

కరీంనగర్/ జమ్మికుంట/ ఆగస్టు 21/ అక్షరం న్యూస్:

ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు బానిసై, క్రెడిట్ కార్డుల ద్వారా తెచ్చిన అప్పులు తీర్చలేక మానసికంగా కుంగిపోయిన ఓ బీటెక్ యువకుడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన చోటు చేసుకుంది.ఫిర్యాదు వివరాల ప్రకారం.. గంగ్రపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి సంపత్ రావు (56), తండ్రి రాజేశ్వరరావు కుమారుడు లింగంపల్లి ప్రదీప్ రావు (30) బీటెక్ పూర్తి చేసి ప్రస్తుతం ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇటీవల కాలంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడి, పలు క్రెడిట్ కార్డుల ద్వారా భారీగా అప్పులు చేశాడు.చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ప్రదీప్, ఇంట్లో ఎవరూ లేని సమయంలో తన బెడ్ రూంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు యువత జీవితాలను ఎలా నాశనం చేస్తున్నాయో చెప్పడానికి ఈ ఘటనే నిదర్శనమని సీఐ రామకృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా చల్లా శివారెడ్డి నియామకం



చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 21( అక్షరం న్యూస్ )

జనసేన పార్టీ రాష్ట అధికార ప్రతినిధి గా చల్లా శివారెడ్డి నియామకం చేశారు.జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధుల జాబితా విడుదల చేసింది దీనికి భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు చల్లా శివారెడ్డి కి అధికార ప్రతినిధి బాద్యత ను అప్పగించారు.ఈ సందర్బంగా శివారెడ్డి మాట్లాడుతూ తనపైన నమ్మకం ఉంచి ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన బాధ్యతకు వంద శాతం న్యాయం చేస్తానని ఎన్నికకు సహకరించిన జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరికి , రాష్ట ఇంచార్జ్ శంకర్ గౌడ్ కి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఆర్కే సాగర్ కి శివారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# కొప్పూర్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలుచేపట్టాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి గ్రామ సమస్యలను వివరించిన కొప్పూర్ సర్పంచ్ గద్ద కుమారస్వామి..




హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / ఆగస్టు 21 / అక్షరం న్యూస్:-

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలోని కొత్తకొండ గ్రామ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరుతూ కొప్పూర్ గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి శుక్రవారం రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.కొప్పూర్ గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై మంత్రి పొన్నం ప్రభాకర్‌తో సర్పంచ్ గద్ద కుమారస్వామి చర్చించారు. గ్రామాభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందని వివరించారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో కొప్పూర్ గ్రామాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ గద్ద కుమారస్వామి ప్రస్తావించిన అంశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా విని సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ గద్ద కుమారస్వామి తెలిపారు.

# అథ్లెటిక్ లో వెల్ది యువకుల సత్తా

- రాష్ట్ర స్థాయికి ఎంపిక



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 21: పట్టుదలతో సాధన చేస్తే గ్రామీణ ప్రాంతం నుంచైనా రాష్ట్ర స్థాయిలో రాణించవచ్చని మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు నిరూపించారు. జనగామ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.అండర్--20 లాంగ్‌జంప్ విభాగంలో కళ్యెం నవీన్ ప్రథమ స్థానం సాధించి సత్తా చాటగా, అండర్--18 100 మీటర్ల పరుగు పందెంలో గొల్లూరి చందు ద్వితీయ స్థానం సాధించాడు. ఇద్దరూ తమ ప్రతిభతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారు.గ్రామీణ ప్రాంతం నుంచి జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయికి చేరుకోవడం అభినందనీయమని గ్రామస్థులు పేర్కొన్నారు. వీరి విజయంతో వెల్ది గ్రామంలో యువతకు కొత్త ఉత్సాహం ఏర్పడిందని, క్రీడల్లో రాణించాలనే తపన ఉన్న యువతకు నవీన్, చందు ఆదర్శంగా నిలిచారని అన్నారు.రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించి వెల్ది గ్రామం పేరు రాష్ట్ర స్థాయిలో మార్మోగించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు. యువ ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, క్రీడా నిర్వాహకులపై ఉందని పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతిలో గ్రామ సభ నిర్వహణ



మద్నూర్ / ఆగస్టు 21 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ గ్రామ పంచాయతీ లో గ్రామ సభ నిర్వహించడం జరిగిందని పంచాయతీ సెక్రెటరీ సందీప్ తెలిపారు. శుక్రవారం రోజున గ్రామ సభ సర్పంచ్ ఉషారాణి సంతోష్, ఉప సర్పంచ్ రమేష్ వాటనల్ వార్, పంచాయతీ పాలక వర్గం, గ్రామస్థుల సమక్షంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది. అడిట్ అధికారుల గ్రామ సభ ద్వారా వారు చేసినటువంటి సర్వేను తెలియజేశారు. సభలో గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా ఆసరా పెన్షన్లు, సీసీ రోడ్లు, తదితర అంశాలను తెలియజేశారు.

# పేదోడి ఆకలిని తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం






- స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 21: కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో పేదల ఆకలిని తీర్చడమే లక్ష్యంగా సన్న బియ్యం పథకం ద్వారా దేశంలో విప్లవాత్మక మార్పును తీసుకొచ్చిందని తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనాపూర్ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి తహసిల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డి అధ్యక్షతన వహించగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొ ని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులు అందక ఎంతో మంది అర్హులైన పేదలు ఇబ్బంది పడ్డారని ఆయన మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ దుకాణాల ద్వారా అందించిన దొడ్డు బియ్యాన్ని రాష్ట్రంలో ఉన్న 80 శాతం నుండి 90 శాతం ప్రజలు తినలేకపోయారని గుర్తు చేసారు. ఆ బియ్యాన్ని ఐదు రూపాయలకు 10 రూపాయ లకు కిలో చొప్పున అమ్ము కోవడం లేదా రీసైక్లింగ్ చేసి కోళ్ల పారాలకు తరలించే వారని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ దుస్థితిని మార్చేందుకు తెల్ల రేషన్ కార్డుదారులకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేసే చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని అయన స్పష్టం చేశారు. దీని ద్వారా మూడు కోట్ల 42 లక్షల మంది పేదలు లబ్ధి పొందుతున్నారని అయన తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన అతి తక్కువ కాలంలో 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకురావడం జరిగింది అని అయన పేర్కొన్నారు.తద్వారా లబ్ధిదారుల సంఖ్యను పెంచామని అయన తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.6 కోట్ల కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత కల్పిస్తున్నట్టు వెళ్ళండించారు. నియోజకవర్గంలో విద్య,వైద్యం,వ్యవసాయం, సంక్షేమం- అభివృద్ధి ఈ ఐదు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అమలు చేస్తున్నట్టు అయన పేర్కొన్నారు.అంతే కాకుండా గ్రామాల్లో రోడ్ల అభి వృద్ధికీ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నట్టు అయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసు లు,జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి నామాల బుచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు గాదే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు మహ్మద్ బాషుమియా,పర్శ సిద్దేశ్, సర్పంచులు బొమ్మ వీరాస్వామి,ఉడుముల బాల శౌరెడ్డి,అబ్రహం, సింగిరెడ్డి సునీత- శ్రీనివాస్,గైని శ్రీనివాస్, ఉపేంద్ర, వల్లాల అశోక్,బైకాని రాజు,నాయకు లు,కార్యకర్తలు,లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ఉద్యమకారుల సంక్షేమం హక్కుల పరిరక్షణపై 23న బహిరంగ చర్చావేదిక

- అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలి:
- తెలంగాణ ప్రజాఫ్రంట్ నేత ప్రవీణ్‌కుమార్..




హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 21/అక్షరం న్యూస్:-

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం గుర్తింపు హక్కుల పరిరక్షణకు సంబంధించిన సూచనలు, సలహాలు, అభిప్రాయాలను సేకరించేందుకు ఈ నెల 23న వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో బహిరంగ చర్చావేదిక నిర్వహిస్తున్నట్లు తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి వరంగల్--హనుమకొండ జిల్లాల ప్రధాన కార్యదర్శి గొల్లూరి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో చర్చావేదికకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు తగిన గుర్తింపు సంక్షేమం, హక్కుల పరిరక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడి 12 ఏళ్లు గడిచినా అనేకమంది ఉద్యమకారులకు ఇప్పటికీ తగిన గుర్తింపు, సహాయం, సంక్షేమ పథకాలు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమ సమయంలో అమరత్వం పొందినవారితో పాటు జైలు శిక్షలు అనుభవించిన వారు కేసులు ఎదుర్కొన్న వారు గాయపడిన వారు మానసిక వేధింపులకు గురైన వారు ఎంతోమంది ఉన్నారని తెలిపారు. ఉద్యమ కేసుల కారణంగా ఇప్పటికీ ఆర్థికంగా మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారు ఉన్నారని పేర్కొన్నారు.ఉద్యమకారుల గుర్తింపునకు ప్రభుత్వం చట్టబద్ధమైన కమిటీని ఏర్పాటు చేసిన నేపథ్యంలో.. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను, వారి అభిప్రాయాలను విశాల ప్రజాభిప్రాయంగా సేకరించి ప్రభుత్వానికి, గుర్తింపు కమిటీకి నివేదిక రూపంలో అందించాలనే ఉద్దేశంతో ఈ చర్చావేదిక నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రజాఫ్రంట్‌తో పాటు ప్రజాసంఘాలు సంస్థలు పౌరసమాజం రాజకీయ పార్టీలు వామపక్ష కమ్యూనిస్టు పార్టీలు వివిధ కులసంఘాలు తెలంగాణ ఉద్యమంలో కీలకంగా భాగస్వాములయ్యాయని చెప్పారు. ఆయా సంఘాలు, సంస్థలు తమ అభిప్రాయాలను వెల్లడించి ఉద్యమకారుల గుర్తింపు కమిటీకి సమగ్ర నివేదిక అందించాలని కోరారు.ప్రత్యేక ఆహ్వానితులుగా కోదండరాం, రాములు నాయక్, శోభన్‌రెడ్డి.. ఈ నెల 23న వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో జరిగే చర్చావేదికకు తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం, రాములు నాయక్, శోభన్‌రెడ్డి ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరవుతారని ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ముఖ్య వక్తగా ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కాశీం పాల్గొంటారని చెప్పారు. ప్రజలు, ప్రజాస్వామికవాదులుమేధావులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని చర్చావేదికను విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో తెలంగాణ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపెల్లి జగన్, తెలంగాణ ప్రజాఫ్రంట్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు పెట్టం కుమారస్వామి, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకుడు గజవెల్లి మురళి తదితరులు పాల్గొన్నారు.

# 21 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -21(అక్షరం న్యూస్ )

ట్రాలీ ఆటో లో అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని పట్టుకున్నట్లు ముస్తాబాద్ ఎస్సై జ్యోతి తెలిపారు. శుక్రవారం ముస్తాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బంధన్ కల్ గ్రామ శివారులో సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానంతో ఆటో ను తనిఖీ చేశారు. ఆటో లో46 బియ్యం సంచులు ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు.దాదాపు 21 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు రవాణా చేస్తున్న వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి ధర్యాప్తు చెపట్టి నట్లు తెలిపారు



## జిల్లా కార్యవర్గ సభ్యుడుగా రామడుగు వెంకటేష్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 21అక్షరం న్యూస్

ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఓదెల గ్రామానికి చెందిన అమాలి కార్మికుడు రామడుగు వెంకటేష్ ఎన్నికైనట్లు ప్రకటించారు ఈ సందర్భంగా ఏఐ టి యు సి పెద్దపల్లి జిల్లా నాలుగో మహాసభ సుల్తానాబాద్ లోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో భారీ ఎత్తున నిర్వహించారు ఈ సందర్భంగా ఓదెల మండల కేంద్రానికి చెందిన హమాలి కార్మిక సంఘ నాయకుడు రామడుగు వెంకటేష్ ను పెద్దపెల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించారు ఈ సందర్భంగా రామడుగు వెంకటేష్ తెలంగాణ పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ నాకు ఈ అవకాశం రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు అమాలి కార్మిక హక్కుల కోసం హమాలి కార్మికుల సంక్షేమం కోసం నిరంతరం వెన్నంటి ఉండి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు అంతేకాదు నా మీద నమ్మకంతో నాకు ఈ బాధ్యతలు అప్పగించారని మండలంలో ఉన్న హమాలి కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ మండల మరియు జిల్లా నాయకులతో సంప్రదించి సమస్య పరిష్కరించేందుకు తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు

## కరీంనగర్ లోని ఎఫ్ ఎఫ్ డి ఫామ్ ను లీజుకు కేటాయించాలని మంత్రి శ్రీహరికి వినతి



కరీంనగర్/జమ్మికుంట/ ఆగస్టు 21/అక్షరం న్యూస్:

శుక్రవారం రోజున హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో రాష్ట్ర ప్రభుత్వ మంత్రి వాకిటి శ్రీహరి ని బండి మల్లేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కరీంనగర్ లో నిరుపయోగంగా ఉన్న ఎఫ్ ఎఫ్ డి ఫామ్ ను చేప పిల్లల పెంపకం కొరకు, లైవ్ ఫిష్ సెంటర్ ను నడుపుకోవడానికి లీజుకు కేటాయించాలని మంత్రి కి వినతి పత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన మంత్రి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ బండి మల్లేష్ , ఫిషరీస్ కాంగ్రెస్ వీణవంక మండల చైర్మన్ ఎలవేణి సదయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారానే ఎరువులు ఏవో భాస్కర్



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 21 అక్షరం న్యూస్

ఓదెల మండలంలోని రైతు సోదరులందరూ ఇకనుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రేమ్. వర్క్ ఫర్టిలైజర్ సేల్ ఎఫ్ ఎస్ సి అనే కొత్త యాప్ ద్వారానే ఎరువులను బుక్ చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ పేర్కొన్నారు ఈ సందర్భంగా శుక్రవారం పోత్కపల్లి రైతు సహకార సొసైటీ లో కొత్త ఎరువుల బుకింగ్ యాప్ విధానాన్ని పరిశీలించిన ఏవో భాస్కర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు సోదరులు ఇకనుండి ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ అనే కొత్త యాప్ ద్వారానే ఎరువులను బుక్ చేసుకోవాలని అన్నారు ఈ యాపు ప్రతి స్మార్ట్ ఫోన్ లో ప్లే స్టోర్ లో అందుబాటులో ఉంటుందని దాన్ని ఇన్స్టాల్ చేసుకొని అవసరమైన ఎరువులు మండలంలో లో ఉన్న ఎరువుల దుకాణాల్లో బుక్ చేసుకోవాలని తెలియజేశారు ఈ యాప్ లో ఏవైనా సాంకేతిక లోపాలుంటే సంబంధిత గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారులకు మరియు డీలర్లను సంప్రదించాలని తెలియజేశారు తప్పకుండా రైతులు ఈ యాప్ ద్వారానే ఎరువులు తీసుకోవాలని ప్రతి ఒక్కరు దీని ఇన్స్టాల్ చేసుకుని బుక్ చేసుకోవాలని తెలిపారు



# బెల్ట్ షాపులను నిషేధించాలని సర్పంచ్‌కి వినతి పత్రం




ఓదెల పెద్దపల్లి ఆగస్టు 21 అక్షరం న్యూస్

ఓదెల గ్రామపంచాయతీ జనరల్ బాడీ సమావేశం నిర్వహిస్తున్న తరుణంలో గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో ఓదెల మండల కేంద్రంలో బెల్ట్ షాపులను నిషేధించి యువతను మద్యానికి బానిసలు కాకుండా కాపాడాలని శుక్రవారం ఓదెల సర్పంచ్ సతీష్ కనీకి రెడ్డి మరియు పాలకవర్గం మరియు కార్యదర్శికి వినతి పత్రం సమర్పించిన గ్రామ యువకులు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఓదెల గ్రామంలో బెల్ట్ షాపులు దాదాపు 20 పైచిలుకు ఉన్నాయని వాటి వలన యువత మద్యానికి అలవాటై తన విలువైన జీవితాలను కోల్పోతున్నారని అంతేకాకుండా మద్యం సేవించి ఇంట్లో తల్లిదండ్రులను భార్య పిల్లలను అనేక ఇబ్బందులు పెట్టి కుటుంబాలను సమాజంలో ఒక విలువ లేని మనుషులుగా నిలబెడుతున్నారని దానిద్వారా ఒక తండ్రి బాధ ఒక కొడుకు పడే బాధ భార్య అనుభవించే నరకం అనుభవిస్తున్నారని చాలామంది మద్యానికి బానిసై తన విలువైన ప్రాణాలను కోల్పోయి భార్యా పిల్లలను అనాథలను చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఇలాంటి బెల్టు షాపుల వలన గ్రామంలో అర్ధరాత్రి వరకు బెల్ట్ షాపులోనే మద్యం సేవిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు కూడా ఉన్నాయని రాత్రిపూట మహిళలు ఏదైనా అవసరం వస్తే రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారని అన్నారు వీటన్నిటికీ బెల్టుషాపులే కారణమని వెంటనే వాటిని గ్రామంలో నిషేధించి ఎవరైనా బెల్ట్ షాపులు అమ్మిన వారిపై కఠినమైన ఆంక్షలు విధించాలని సర్పంచ్ మరియు కార్యదర్శిని కోరినట్లు తెలిపారు ఈ విషయంపై స్పందిస్తూ తప్పకుండా గ్రామ పాలకవర్గంతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీష్ కనకిరెడ్డి ఉప సర్పంచ్ గోపతి శ్రీలత ప్రవీణ్ వార్డు సభ్యులు రాపల్లి రాజయ్య దూలం సదానందం గొర్ల శ్రీనివాస్ తో పాటు తుడి సురేష్ ముదిరాజ్. బీరం రవి ఆసంశెట్టి కృష్ణ. దొంగరి రాజేష్ మంద రాజయ్య ముదిరాజ్ పెండం ఓదెలు ముదిరాజ్ గొడుగు కనకయ్య తుడి శ్రీనివాస్ ముదిరాజ్. పచ్చిమట్ల బన్నీ గౌడ్ మార్క సాయి తేజ గౌడ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# మల్లారంలో పశువైద్య శిబిరం ప్రారంభించిన మంత్రి పొన్నం





- **పశుపోషకులకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం..మంత్రి పొన్నం**

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/ఆగస్టు 21/అక్షరం న్యూస్:-

పశుపోషకుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామంలో శుక్రవారం పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెకు ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉచిత పశువైద్య, గర్భకోశ లబ్ధి శిబిరాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వాటి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. సంతానోత్పత్తికి సంబంధించిన సమస్యలను గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించారు. పశుపోషకులకు పశువుల సంరక్షణ, ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి తదితర అంశాలపై వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు.

గ్రామీణ ప్రాంతాల్లోనే పశుపోషకులకు అవసరమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇటువంటి శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏడీలు సత్యప్రసాద్, రఘుబాబు, మండల పశు వైద్యాధికారి డాక్టర్ రోజారాణి, వైద్యులు నవత, మాళవిక, సిబ్బంది సుధీర్, రవళి, రవి, రాజయ్య, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలి

- **తహసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 21/అక్షరం న్యూస్ : భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల ఆధ్వర్యంలో శుక్రవారం రోజు న స్థానిక తహసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దొంతరవేన రమేష్ యాదవ్ మాట్లాడుతూ... జమ్మికుంట మండలంలోని ప్రజలు గృహ నిర్మాణ పనులకు, అలాగే ప్రభుత్వం మంజూరు చేసే నిధులతో చేపట్టే అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని జమ్మికుంట మండలంలో ఇసుక రీచ్ ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను కోరినట్లు చెప్పారు. జమ్మికుంట మండలానికి ఇసుక రీచ్ ఏర్పాటు చేయకపోతే ప్రజలతో కలిసి, బీజేపీ కార్యకర్తల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తహసిల్దార్ కు వినతిపత్రం ద్వారా తెలియజేసినట్లు మండల అధ్యక్షులు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, సర్పంచులు కేవిడే కుమార్ స్వామి, గరికడి శ్రీధర్, నాయకులు పుల్లూరి ఈశ్వర్, నాగపురి విక్రమ్, కొట్టాల మల్లేష్, భీమిలి వెంకటేశ్వర్లు, శెట్టి హరీష్, కనబోయిన సమ్మయ్య, భీమిలి కిషన్ రావు, గరిగంటి శ్రీధర్, లింగమూర్తి, శ్రీనివాస్, ఆవుల తిరుపతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ విజయ రమణారావు



ఓదెల పెద్దపల్లి ఆగస్టు 21 అక్షరం న్యూస్

ఓదెల మండలంలో పిట్టల ఎల్లయ్య పల్లెలో ఇద్దరు ఓదెల గ్రామంలో ఇద్దరు కొమిర గ్రామంలో ఇద్దరు మడక గ్రామంలో ఒకరు ఇటీవల మృతి చెందడంతో. శుక్రవారం మృతుల కుటుంబాలను కలిసి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబాలకు మనోధైర్యం కల్పించి భరోసా కల్పించినప్రభుత్వ విప్ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆయన వెంట మండల పార్టీ నాయకులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పిట్టల రవికుమార్ ముదిరాజ్ నాయకులు గోపు నారాయణరెడ్డి ఆకుల మహేందర్ వివిధ గ్రామాల సర్పంచులు తోపాటు తదితరులు పాల్గొన్నారు

# పల్లె పల్లెకు ప్రజా వద్దకు మంత్రి పొన్నం






- పల్లె సమస్యల పరిష్కారమే లక్ష్యం.. ృ గ్రామాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక
- రైతులు, మహిళలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యం: మంత్రి పొన్నం..

హనుమకొండ జిల్లా / భీమదేవరపల్లి / ఆగస్టు 21 / అక్షరం న్యూస్:-

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా పల్లె పల్లెకు పొన్నం అన్న-పల్లె పల్లెలో ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని వీర్లగడ్డ తండా, మల్లారం, రసూల్‌పల్లి, చంటయ్యపల్లి, ఎర్రబెల్లి గ్రామాల్లో శుక్రవారం మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించడంతో పాటు గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను నమోదు చేసి సాధ్యమైన వాటిని వెంటనే పరిష్కరిస్తామని నిధులు అవసరమైన పనులను దశలవారీగా చేపడతామని తెలిపారు.



## సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష..

గ్రామాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పెద్ద సంఖ్యలో ప్రజలు లబ్ధి పొందుతున్నారని అధికారులు మంత్రికి వివరించారు. రేషన్‌కార్డులు, అలాగే స్మార్ట్ రేషన్ కార్డు పంపించేశారు. సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి కింద ఉచిత విద్యుత్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు, కల్యాణలక్ష్మి--షాదీముబారక్ వంటి పథకాల ప్రయోజనాలు అర్హులకు అందుతున్నాయని తెలిపారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. కొత్త పెన్షన్ల కోసం ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉన్నందున వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా హెచ్ఐవీ తదితర అర్హతలు కలిగిన వారికి అవగాహన కల్పించాలని సూచించారు.





## గౌరవెల్లి ప్రాజెక్టుకు ప్రాధాన్యం

హుస్నాబాద్ నియోజకవర్గ రైతుల సాగునీటి అవసరాలను తీర్చేందుకు గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి కాలువల ద్వారా నీరందిస్తామని మంత్రి తెలిపారు. కాలువల భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని ప్రాజెక్టు పనులతో పాటు పెండింగ్‌లో ఉన్న రహదారి పనులను కూడా వేగంగా పూర్తి చేస్తామని చెప్పారు.

రసూల్‌పల్లి--వీర్లగడ్డ తండా మార్గంలో లోలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.2.54 కోట్లు, రసూల్‌పల్లిలో మరో బ్రిడ్జి నిర్మాణానికి రూ.1.65 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రసూల్‌పల్లి--మల్లారం రహదారి అభివృద్ధికి సుమారు రూ.86 లక్షలు మంజూరు చేశామని చెప్పారు. చంటయ్యపల్లి స్టేజీ నుంచి గ్రామం వరకు రహదారి పనులను నెల రోజుల్లో పూర్తి చేస్తామని ఎర్రబెల్లి--నరహరి తండా రహదారి పనులను కూడా నెల రోజుల్లో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి..

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు తక్కువ నీటితో సాగు చేసే ఆరుతడి ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి సూచించారు. ఆయిల్‌పామ్ సాగుతో దీర్ఘకాలంలో మెరుగైన ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. గ్రామాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్న రైతులను అభినందించారు.

వర్షపు నీటిని వృథా చేయకుండా ప్రతి చుక్కను ఒడిసిపట్టాలని జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. పంట పొలాల్లో ఫామ్‌పాండ్ల నిర్మాణాన్ని ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు.

## విద్య వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ...

మూతపడిన ప్రభుత్వ పాఠశాలలను పునఃప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. విద్యార్థుల సంఖ్యను పెంచడంతో పాటు పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. విద్యార్థులను చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రోత్సహించాలని సూచించారు. గ్రామాల్లో ఆరోగ్య పరిస్థితులపై ఆశా కార్యకర్తల ద్వారా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అవసరమైన వారికి వైద్య పరీక్షలు, మందులు అందించాలని అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలు, గర్భిణులు బాలింతలకు పోషకాహారం, ఆరోగ్య సేవలు సక్రమంగా అందేలా చూడాలని సూచించారు.

## సౌర విద్యుత్ వినియోగంపై అవగాహన..

ప్రజలు పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఇళ్లపై సౌర విద్యుత్ వ్యవస్థలను ఏర్పాటు చేసుకుని అవసరమైన విద్యుత్‌ను వినియోగించుకోవడంతో పాటు అదనంగా ఉత్పత్తయ్యే విద్యుత్‌ను గ్రిడ్‌కు విక్రయించుకునే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వ భవనాల్లోనూ సోలార్ విద్యుత్ ఏర్పాటుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

## కొత్తకొండ మండల ఏర్పాటుకు హామీ..

ఎర్రబెల్లి పర్యటనలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్త మండలాల ఏర్పాటు జరిగితే కొత్తకొండ మండలం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కొత్తకొండ మండలం ఏర్పాటైన సమయంలో ఎర్రబెల్లిని అందులో చేర్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటుకు సర్పంచ్ స్థలం విరాళంగా ఇవ్వడాన్ని మంత్రి అభినందించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి స్టీల్ బ్యాంకుల వినియోగాన్ని పెంచాలని, మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి ఉపాధి అవకాశాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమాల్లో మండల తహసీల్దార్ రాజేష్, కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు పోచంపల్లి రాజిరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు జాలి ప్రమోద్ రెడ్డి, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల అధికారులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రసవానంతరం చాలా మంది మహిళల్లో పెరుగుతున్న టైప్ 2 డయాబెటిస్ సమస్య..

ప్రపంచవ్యాప్తంగా టైప్-2 మధుమేహం కేసులు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో యువ మహిళల్లో ఈ వ్యాధి మరింత ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందని తాజా పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. ఒకప్పుడు వృద్ధాప్యంలో ఎక్కువగా కనిపించే వ్యాధిగా భావించిన టైప్-2 డయాబెటిస్ ఇప్పుడు యువతను, ముఖ్యంగా 40 ఏళ్లలోపు మహిళలను ఎక్కువగా ప్రభావితం చేస్తోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, చిన్న వయస్సులోనే ఈ వ్యాధి సోకితే గుండెపోటు, పక్షవాతం వంటి తీవ్రమైన సమస్యలు త్వరగా వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ఇటీవల విడుదలైన అధ్యయన నివేదిక ప్రకారం 2017 నుంచి 2024 మధ్య 40 ఏళ్లలోపు మహిళల్లో టైప్-2 మధుమేహం నిర్ధారణలు 47 శాతం పెరిగాయి. అదే సమయంలో 40 నుంచి 79 ఏళ్ల వయస్సు కలిగిన మహిళల్లో ఈ పెరుగుదల 22 శాతంగా నమోదైంది. పురుషుల్లో కూడా పెరుగుదల కనిపించినప్పటికీ, 40 ఏళ్లలోపు పురుషుల్లో ఈ సంఖ్య 34 శాతం మాత్రమే పెరిగింది. దీంతో యువ మహిళల్లో పెరుగుతున్న మధుమేహం సమస్యపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### గర్భధారణలో వచ్చే జీడీఎం కారణం..

ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా గర్భధారణ సమయంలో వచ్చే గెస్టేషనల్ డయాబెటిస్ మెల్లిటస్ (జీడీఎం)ను గుర్తించారు. గర్భధారణ సమయంలో తొలిసారిగా కనిపించే ఈ రకం మధుమేహం ప్రసవం తర్వాత సాధారణంగా తగ్గిపోతుంది. అయితే ఒకసారి జీడీఎం వచ్చిన మహిళల్లో భవిష్యత్తులో శాశ్వత టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుందని పరిశోధకులు చెబుతున్నారు. అధ్యయనం ప్రకారం, గెస్టేషనల్ డయాబెటిస్ వచ్చిన మహిళల్లో ఐదేళ్లలో 11 శాతం మంది ప్రీడయాబెటిస్ దశకు చేరుకుంటున్నారు. పదేళ్లలో 15 శాతం మంది పూర్తి స్థాయి టైప్-2 మధుమేహానికి గురవుతున్నారు. అయినప్పటికీ, జీడీఎం చరిత్ర ఉన్న మహిళల్లో కేవలం 57 శాతం మంది మాత్రమే ప్రతి సంవత్సరం చేయాల్సిన హెచ్‌బీఏ1సీ రక్తపరీక్ష చేయించుకుంటున్నట్లు గుర్తించారు. ప్రసవం తర్వాత తగిన వైద్య పర్యవేక్షణ లేకపోవడం కూడా పెద్ద సమస్యగా మారుతోంది. సర్వేలో పాల్గొన్న మహిళల్లో మూడింట ఒక వంతుకు పైగా మంది ప్రసవానంతరం ఆరోగ్య సేవల నుంచి పూర్తిగా దూరమైనట్లు భావిస్తున్నట్లు వెల్లడించారు. దీంతో టైప్-2 మధుమేహాన్ని ముందుగానే గుర్తించి నివారించే అవకాశాలు కోల్పోతున్నారని నిపుణులు చెబుతున్నారు.

### చిన్న వయస్సులోనే వస్తే..

టైప్-2 మధుమేహం చిన్న వయస్సులో వస్తే అది మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. రక్తనాళాలు, గుండె, మూత్రపిండాలు, కళ్లపై ప్రభావం చూపే సమస్యలు త్వరగా అభివృద్ధి చెందే అవకాశం ఉందని పేర్కొంటున్నారు. అందుకే ప్రసవం అనంతరం మహిళలకు క్రమం తప్పకుండా పరీక్షలు, జీవనశైలి మార్పులపై మార్గనిర్దేశం అందించడం అత్యవసరమని సూచిస్తున్నారు. గెస్టేషనల్ డయాబెటిస్ సాధారణంగా గర్భధారణ 24 నుంచి 28 వారాల మధ్య కనిపిస్తుంది.

# ఆగస్టు 31 న సామాజిక న్యాయ సంకల్ప సభ : వేణు మాధవ్



- టి.ఆర్.ఎస్. ప్రభుత్వం రాగానే సామజిక న్యాయం.
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి.
- కార్పొరేట్ స్థాయిలో ఉచిత విద్యా. వైద్యం.
- భూలక్ష్మి ద్వారా ఒక ఎకరం.
- అన్ని వర్గాల వారికి అసెంబ్లీలో స్థానం.
- సామజిక న్యాయం భాగంగా కార్యాచరణ.
- నిరోద్యోగ యువతకు ఉపాధి.
- ఉద్యోమ కారులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్లు.
- ప్రజల వద్దకే టి.ఆర్.ఎస్. పాలన.
- బి. సి. సామజిక వర్గానికి పెద్ద పీఠ
- ఆగస్టు 31న నిజామాబాదు లో బహిరంగ సభ.

మద్నూర్ / ఆగస్టు 21 ( అక్షరం న్యూస్ - కామారెడ్డి )

జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ వేణు మాధవ్ రాష్ట్ర నాయకుడు సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో మద్నూర్ కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జిల్లా కార్యకర్తలు సమావేశం ఏర్పార్చుడం జరిగింది. శుక్రవారం రోజున సురేష్ గౌడ్ ఇంట్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ విధి విధానాలకు నాయకుల సమక్షంలో వివరించడం జరిగింది. జహిరాబాద్ పార్లమెంట్ పార్టీ ఇంచార్జ్ వేణు మాధవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు సామజిక, బడుగు, బలహీన వర్గాలకు సమూచిత స్థానం కల్పించాలనే ఉద్దేశంలో మాజీ ఎంపీ కవిత తెలంగాణ రక్షణ పార్టీ ఆవిర్భవించిన విషయాన్నీ తెలిపారు. నిజామాబాదు జిల్లా కేంద్రంలో ఆగస్టు 31 రోజున కవితమ్మ పార్టీ సామజిక న్యాయం కోసం ఒక సభను పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు అన్ని వర్గాలు తమ హక్కుల కోసం, సామజిక న్యాయం కోసం సభ కు వచ్చి గట్టి సంకల్పన్ని ఏర్పార్చాలని కోరారు. వేణు మాధవ్ మాట్లాడుతూ కవితమ్మ ముఖ్య లక్షణం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి, సమూచిత స్థానం, రైతన్నలకు పెద్ద పీఠ, రాష్ట్ర అసెంబ్లీ లలో సమూచిత న్యాయం ద్వారా అందరికి శాసన సభ్యులుగా వారికి అసెంబ్లీకి పంపించడం, రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల నుండి కార్పొరేట్ పాఠశాలలో బడుగు బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య తో పాటు వారికి కార్పొరేట్ స్థాయిలలో ఉచిత చికిత్స పై దృష్టి వహించడం జరుగుతుందని తెలిపారు. భూమి లేని నీరు పేదలకు, బడుగు బలహీన వర్గాల కోసం ప్రత్యకంగా భూ లక్ష్మి పథకం ద్వారా పేదింటి వారి కుటుంబానికి ఒక ఎకరం భూమి అందించడం జరుగుతుందని తెలిపారు. బీసీ లకు 42% రిజర్వేషన్ కాకుండా 50 % శాతం రిజర్వేషన్లు ఇచ్చి బడుగు బలహీన వర్గాలకు సమూచిత న్యాయం స్థానం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమాయక ప్రజలను మోసం చేస్తూ వారి ఉజ్వల జీవితాలను నాశనం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రం లో కానీ కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వాలు కార్పొరేట్ పాఠశాలకు, కార్పొరేట్ ఆసుపత్రులకు పత్తాసు పలకడం జరుగుతుందని తెలిపారు. సామాన్య కుటుంబం కానీ ఒక పేద రైతు యొక్క పిల్లలు విద్యా కు దూరం అవుతున్న విషయాన్నీ తెలియజేశారు. కార్పొరేట్ పాఠశాలలో లక్షల లక్షల ఫీజులు ఉండగా చేసేది ఏమి లేక బడుగు బలహీన వర్గాల పిల్లల తల్లిదండ్రులు ఫీజులు కట్టలేక ఉన్నటువంటి ఆస్తులను అమ్ముకొని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కొరకు బాకీలు, ఆస్తులు అమ్ముకుంటున్నా విషయం రాష్ట్ర ప్రభుత్వం కు నిమ్మకు నీరేత్తు లాగా ఉన్నదని తెలిపారు. బడుగు బలహీన వర్గాలపై కొద్దిగన్న మమకారం ఉంటే తక్షణమే ఉచిత విద్యా, ఉచిత వైద్యం కార్పొరేటార్లలో అమలు చేసి చిత్త శుద్ధి నిరూపించుకోవాలని కోరారు. లేని యెడల తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్ష్యురాలు కవిత ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలలో సామజిక న్యాయం అనే సంకల్పంతో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సమావేశాలు ఏర్పర్చి ప్రజలను జాగృతం చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర అసెంబ్లీలలో అన్ని వర్గాల వారికి సమూచిత స్థానం కల్పించని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వల యొక్క

ద్వంద వైఖరిని తెలియజేశారు . రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాల వారి సహకారం తో తెలంగాణ రక్షణ సేన పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పర్చి విద్యా, వైద్యం లను ఉచితం చేయడం తో పాటు రైతన్నలకు అన్ని రకాలుగా పెద్ద పీఠ వేసి సమూచిత స్థానం కల్పించడమే కవిత లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ ఉద్యమ కారులకు ఇప్పటి వరకు వారికి మొండి చెయ్యి చూపించడమే తప్ప ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చడం ప్రభుత్వం యొక్క వైఫల్యం కు నిదర్శనం అని తెలిపారు. ఉద్యమ కారులకు ఇంటి స్థలం, పెన్షన్ ఇవ్వకుండా వారి యొక్క జీవితాలతో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నేల ( ఆగస్టు -31) రోజున నిజామాబాదు లో నిర్వహించే తెలంగాణ రక్షణ సేన పార్టీ సభకు ఉమ్మడి మండలాల బడుగు బలహీన వర్గాల వారు, అన్ని వర్గాల వారు సభకు పాల్గొని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వల యొక్క మేడలను వంచాలని జహిరాబాద్ ఇంచార్జ్ వేణు మాధవ్ పత్రిక ప్రకటన ద్వారా కవితమ్మ పార్టీ విధి, విధానాలను తెలియ జెశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సురేష్ గౌడ్, కామారెడ్డి జిల్లా యూత్ ప్రెసిడెంట్ కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు మిత్రవాణి, అది , జుక్కల్ నియోజక ఇంచార్జ్ బోర్గి సంజీవ్, తెలంగాణ ఉద్యమకారులు, మండల నాయకులు రమేష్ రాథోడ్, బిచ్కుంద మండల నాయకురాలు మాధవి మద్నూర్ మండల నాయకులు హన్మాండ్లు బండి వార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక బెటర్ ఛాయిస్



హైదరాబాద్,ఆగస్ట్21 పార్లమెంట్ సమావేశాలు ముగిసిన తీరును గమనిస్తే..ప్రతిపక్షాలు సభను స్తంభించడం మినహా చేసిందేమీ లేదు. లోపలా, బయటా ప్రియాంక తీరు ఆశాజనకంగా ఉంది. ఆమె సపందర్భోచితంగా మాట్లాడుతున్నారు. రాజకీయంగా మోడీని లేదా బిజెపిని ఎదుర్కొనే విషయంలో ఆమె సందర్భోచితంగా మాట్లాడ గలుగు తున్నారు. ఈ లెక్కన కాంగ్రెస్‌కు ఆమె సరైన నేతగా దారి చూపగలరని భావించవచ్చు. పార్మలెంటులో సమస్యలపై ఆమె అవగాహనతో మాట్లాడుతున్నారు. ఎందుకంటే రాహుల్ కేవలం మోడీ లక్ష్యంగా చేస్తున్న విమర్శలు పెద్దగా ఆకట్టుకోలేక పోతున్నాయి. మోడీని నిందించడం తప్ప ఆధారాలను సమర్పించే ప్రయత్నం ఇప్పటి వరకు చేయలేదు. అయినా ఆయనలో మార్పు కనిపించడం లేదు. ఎందుకంటే పార్లమెంటులో కూడా మళ్లీ ఇదే విధంగా తన పాతపాటనే పాడారు. ఓట్ల తొలగింపు ప్రక్రియ సర్‌ను తప్పుపట్టడమే పెద్ద తప్పు. లోక్‌సభలో అంశాలపై జరిగిన చర్చలో..విపక్ష సభ్యులు మాట్లాడిన తీరును పరిశీలిస్తే.. రాహుల్ తన అపరిపక్వతను మరోమారు బయట పెట్టుకున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ఎంపి ప్రియాంకా వాద్రా మాత్రం పరిణతి చెందిన రాజకీయ నేతగా రాణించారు. వందేమాతరంపై చర్చలో ప్రియాంక ఓ రకంగా మోడీని అడ్డుకుని తీరారనే చెప్పాలి. గత సమావేవాల్లో వందేమాతరం ప్రస్తావన ద్వారా నెహ్రూను ఎండగట్టాలన్న తీరును కూడా తప్పు పట్టారు. ఒకవేళ నెహ్రూ గురించి అయితే ఓ రోజంతా చర్చిద్దామని, తిరిగి మళ్లీ నెహ్రూ జోలికి వెళ్లవద్దని అన్నారు. అయితే ఆమె మాట్లాడిన తీరు పరిణతి చెందిన రాజకీయ నేతగా కనిపించారు. సమస్యలను లోతుగా ఎత్తిచూపి మాట్లాడే సత్తా ఉన్న నేతగా కనిపించారు. రాహుల్‌తో పోలిస్తే ఆమె చాలా మెరుగైన నాయకత్వ లక్షణాలను కనబర్చారు. రాజ్యాంగ వ్యవస్థను పనిచేయకుండా అడ్డుకున్నట్లేనని గురించండ లేదు. డీ లిమిటేషన్‌పై మళ్లీ పార్లమెంట్ పెడితే ప్రియాంకను ముందు పటెట్టడం మంచిది. ప్రజలను ఆకట్టుకునేలా ప్రసంగం చేయగలదు. అలాగే తప్పులను ఎత్తిచూపే విధం ఆకట్టుకుంది. కేవలం ఆర్‌ఎస్‌ఎస్‌ను దుమ్మెత్తి పోయడం ద్వారా మైనార్టీ ఓటు బ్యాంక్‌ను పదిల పర్చుకునే ఎత్తుగడ ప్రదర్శించారు. ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభలో ప్రత్యేక చర్చ జరగాలి. సంస్థాగత వ్యవస్థ మొత్తాన్ని ఆరెస్సెస్ టోకుగా గుప్పిట పట్టిందని చెప్పడం ద్వారా వ్యవస్థను తప్పు పట్టారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నా ఎన్నికల సంఘం ఇదే చేసేది. భారత ప్రజాస్వామ్యానికి భంగం కలిగేలా ఎన్నికల సంఘాన్ని భాజపా వాడుకుంటోందని ఆరోపించడం ద్వారా ప్రజల్లో తనకు ఇమేజ్ లేదని చెప్పుకున్నారు. నేతలు నిష్పాక్షికంగా ఉన్నప్పుడే ఎన్నికల సంస్కరణలు సాధ్యమవుతాయని గుర్తించాలి. కాంగ్రెస దేశంలో దశాబ్దాల పాటు పాలన చేసింది. ఎన్నికలవ్యవస్థపై దాడిచేసే బదులు నిర్మాణాత్మక విమర్శలు,సూచనలు చేసివుంటే రాహుల్ ప్రతిభ ఇనుమడించేది. అందుకే ప్రియాంకతో పోలిస్తే రాహుల్‌కు విషయ పరిజ్ఞానం తక్కువని తేలిపోయింది. మొత్తం ఎన్నికల తీరునే తప్పు పట్టారు. సర్ ప్రక్రియను కూడా తప్పు పట్టడం రాజ్యాంగ వ్యవస్థల పనితీరును ప్రశ్నించడం తప్ప మరోటి కాదు. రాహుల్ పరిణతి రాజకీయాలు అవలంబించాలి. రాహుల్‌గాంధీ ఎంతకూ ఓట్ చోరీ, నిరుద్యోగిత అంశాలకే పరిమితమయ్యారు. అంతే తప్ప సమస్యలు లేదా ప్రజలు నిరంతరం ఎదుర్కొంటున్న ప్రధాన విషయాలను ప్రస్తావించడం లో రాహుల్ విఫలం అయ్యారు. పార్లమెంటులో అనేక సమస్యలను ప్రస్తావించి చర్చించడంలో విపక్షనేతగా విఫలం అయ్యారు. విపక్షాల పట్ల ప్రజల్లో ఒక ప్రగాఢ ఆకాంక్షను నెలకొల్పడంలోనూ ప్రతిపక్ష రాజకీయ పార్టీలు విఫలమయ్యాయి. ప్రజలు ఏం సమస్యలు ఎదుర్కొంటున్నారో..పార్లమెంట్ వేదికగా వాటికి ఎలాంటి పరిష్కారం చూపాలో అన్నది విపక్ష పార్టీల బాధ్యత. కేవలం ఓట్ చోరీ నినాదాలతో ముందుకు నడవలేరు. పార్లమెంటు లో ఆయా అంశాలపై చర్చ జరక్క పోవడానికి కారణం ఇదే. అందుకు విపక్ష పార్టీలదే బాధ్యత. కాంగ్రెస్‌కు సంబంధించినంత వరకు ప్రియాంకను విపక్ష నేతగా చేస్తే మంచిది. ఆమెను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి. అప్పుడు ఆమె రాటుదేలుతుందనడంలో ఎలాంటి అనుమానాలు అక్కర్లేదు. డీ లిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల బిల్లులో ఆమెను ముందు నిలబెడితే మంచిది.

## పవన్, లోకేశ్‌ల వరలక్ష్మీ వ్రత శుభాకాంక్షలు

అమరావతి, ఆగస్టు 21 వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మీ స్వరూపంగా పూజిస్తామని అన్నారు. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని పవన్ ఆకాంక్షించారు. 'శ్రావణ మాసంలో నిర్వహించే పవిత్రమైన వరలక్ష్మీ వ్రతం భక్తిశ్రద్ధలకు, కుటుంబ సౌభాగ్యానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక. శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని వరలక్ష్మీ స్వరూపంగా పూజిస్తూ, కుటుంబ సభ్యుల ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం, శాంతి, సౌభాగ్యం కోసం ప్రార్థించే ఈ పవిత్ర పర్వదినం మన ఆధ్యాత్మిక వారసత్వంలోని గొప్ప విశిష్ఠతను ప్రతిబింబిస్తుంది. ఈ పవిత్ర శ్రావణ శుక్రవారం శ్రీ వరలక్ష్మీ అమ్మవారి కరుణాకటాక్షాలు అందరికీ అందాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి, సమృద్ధి నిండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ప్రజలందరికీ నా హృదయపూర్వక వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలు' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.మహిళలకు సౌభాగ్యాన్ని, ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగ వరలక్ష్మీ వ్రతం అని మంత్రి లోకేశ్ అన్నారు. ఆ వరలక్ష్మీ దేవి కృపతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటూ శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఏపీ ప్రజలకు మంత్రి లోకేశ్... ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

## రూపారెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి

### హన్మకొండలో టీచర్ల ర్యాలీ

హన్మకొండ,ఆగస్ట్21 నల్గొండ జిల్లాలోని నాగార్జున హై స్కూల్ ప్రిన్సిపాల్ రూపారెడ్డి దారుణ హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ హనుమకొండ జిల్లా అన్‌అయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ (హడుప్సా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్క్ నుంచి హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో హడుప్సా సభ్య పాఠశాలలకు చెందిన కరెస్పాండెంట్లు, ప్రిన్సిపల్స్?, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో రూపారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ర్యాలీ అనంతరం హడుప్సా ప్రతినిధులు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్వోను కలిసి వినతిపత్రం సమర్పించారు. రూపారెడ్డి హత్యకు బాధ్యులైన వారిపై ఎలాంటి జాప్యం లేకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, దోషులకు తగిన శిక్ష పడేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో హడుప్సా అధ్యక్షుడు తక్కళ్లపల్లి బుచ్చిబాబు, జనరల్ సెక్రటరీ ఎం.సంతోష్‌రెడ్డి, ట్రెజరర్ డి.శంకర్, చీఫ్ అడ్వైజర్లు జనార్ధన్, వేణుమాధవ్, వైస్ ప్రెసిడెంట్ రాజేశ్వర్‌రావు, జాయింట్ సెక్రటరీ మధుకర్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, రామారావు, వెంకట్రెడ్డి, ఏ.ఎం.రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## కాళేశ్వరం నీటితో చెరువులు నింపాలి

### బిఆర్ఎస్ నేతల డిమాండ్

యాదాద్రి,ఆగస్ట్21 వర్షాభావంతో ఎండిపోతున్న పంటలను ఆదుకునేందుకు ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలను కాళేశ్వరం జలాలతో నింపి రైతులకు సాగునీరు అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం రాజాపేట మండలం బొందుగులలో ఎండిపోయిన పంట పొలాలు, చెరువును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కల్లూరి రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పంటలు ఎండిపోతున్నాయన్న సమాచారంతో క్షేత్రస్థాయిలో పరిశీలించగా, నాట్లు వేసిన 25 రోజులకే పంటలు ఎండిపోతున్న దుస్థితి కనిపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే సుమారు 50 నుంచి 60 ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని, మరో 100 ఎకరాల వరకు పంటలు ఎండిపోయే దశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ పరిస్థితిని చూసి గుండె తరుక్కుపోయిందన్నారు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా పాడిపంటలతో కళకళలాడిందని అన్నారు. గత ఏడాది ఆలేరు నియోజకవర్గంలో 1,000 చెరువులు నింపామని స్థానిక ఎమ్మెల్యే ప్రకటించారని, ప్రస్తుతం వర్షాలు లేక చెరువులు, బోర్లు, బావులు ఎండిపోతున్నా చెరువులు నింపాలనే సోయి ఎందుకు లేదని ప్రశ్నించారు. తక్షణమే కేసీఆర్ నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు జలాలతో ఆలేరు నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నింపి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. అలాగే తపాస్‌పల్లి జలాలతో బొందుగుల చెరువును నింపి రైతులను ఆదుకోవాలని కోరారు. రైతుల సమస్యలను పట్టించుకోకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ, విదేశీ పర్యటనలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్, మాజీ ఎంపీపీ బాలమణి యాదగిరిగౌడ్, జల సాధన సమితి అధ్యక్షుడు ఎర్ర గోకుల జశ్వంత్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మర్ల నాగరాజు, ఉపసర్పంచ్ యండి అబీద్, నాయకులు గుండెగోని శీను, రాంగోపాల్‌రెడ్డి, వరిమడ్ల బాలకృష్ణ, స్వామి, నిమ్మల సుదర్శన్, బోయిని రాజు, మాపు భాస్కర్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మిని కొనసాగించాలి

### ముథోల్ నేతల డిమాండ్

ఆదిలాబాద్,ఆగస్ట్21 పేదింటి ఆడబిడ్డల వివాహానికి ఆర్థికంగా అండగా నిలుస్తున్న కల్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాలను యథావిధిగా కొనసాగించాలని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కుభీర్ మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి తహసీల్ కార్యాలయం వద్ద బైటాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకు ముందు అన్నబావు సాటే, చత్రపతి శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీ విఠలేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను నిర్వీర్యం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టేందుకు బీఆర్ఎస్ శ్రేణులు సిద్ధంగా ఉన్నారని, బీఆర్ఎస్ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈపాటికి ఇన్సూరెన్స్ కంపెనీకి ప్రీమియం చెల్లించకపోవడంతో రైతు బీమా పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# జహీర్ ఖాన్ సలహాతోనే నేను ఓపెనర్‌గా..



టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ విధ్వంసం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. రెడ్ బాల్ క్రికెట్‌లో దూకుడుగా ఆడిన తొలి బ్యాటర్ సెహ్వాగ్ అనడంలో కూడా ఎలాంటి అతిశయోక్తి లేదు. 99, 199, 299 పరుగుల వద్ద కూడా సిక్సర్ బాదిన ఏకైక డాషింగ్ బ్యాటర్ సెహ్వాగ్. అయితే కెరీర్ ఆరంభంలో సెహ్వాగ్ లోయర్ మిడిలార్డర్‌లో ఆడేవాడు. ఆ తర్వాత ఓపెనర్‌గా ప్రమోషన్ అందుకొని ఆకా శమే హద్దుగా చెలరేగాడు. అప్పటి కెప్టెన్ సౌరవ్ గంగూలీ.. సెహ్వాగ్ కోసం తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేశాడని అంతా అనుకుంటారు. కానీ తనను ఓపెనర్‌గా ప్రమోట్ చేసింది గంగూలీ కాదని తాజాగా సెహ్వాగ్ వెల్లడించాడు. పాకిస్థాన్ మాజీ ప్లేయర్ షోయబ్ అక్తర్‌తో ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ వీరేంద్ర సెహ్వాగ్ ఈ విషయాన్ని పంచుకు న్నాడు. ఏడో స్థానంలో బ్యాటింగ్ చేసే తనను ఓపెనర్‌గా ఆడించాలని గంగూలీకి జహీర్ ఖాన్ చెప్పాడని సెహ్వాగ్ గుర్తు చేసుకున్నాడు. ఓపెనర్‌గా తాను విఫలమైతే జట్టు నుంచి తొలగించవద్దని గంగూలీని తాను వేడుకున్నానని, దానికి అతను హామీ ఇచ్చాడని సెహ్వాగ్ చెప్పుకొచ్చాడు. సచిన్ గాయంతో జట్టుకు దూరమవడంతో 2002లో ఇంగ్లండ్‌తో టెస్ట్ మ్యాచ్‌లో సెహ్వాగ్ ఓపెనర్‌గా అరంగేట్రం చేశాడు. తొలి బంతి నుంచే బౌండరీలు బాది టెస్ట్ క్రికెట్‌కు దూకుడు పరిచయం చేసిన సెహ్వాగ్.. 104 టెస్ట్‌ల్లో 23 సెంచరీలు, 32 హాఫ్ సెంచరీలతో 8586 పరుగులు చేశాడు. ఇందులో రెండు ట్రిపుల్ సెంచరీలు ఉన్నాయి. 251 వన్డేలు ఆడిన సెహ్వాగ్ 15 సెంచరీలతో 8273 పరుగులు సాధించాడు. ఇండోర్‌లో జరిగిన మ్యాచ్‌లో అతను 219 పరుగులతో డబుల్ సెంచరీ కూడా సాధించాడు. 2007 టీ20 ప్రపంచకప్ , 2011 వన్డే ప్రపంచకప్‌లను భారత్ గెలుచుకోవడంలో కీలక పాత్ర పోషించాడు. సెహ్వాగ్‌ను ఓపెనర్‌గా ఆడించాలని జహీర్ ఖాన్ ఇచ్చిన సలహా.. భారత జట్టు రాతనే మార్చేసింది.



# నటి షావుకారు జానకి మృతి

- వయోసంబంధ అస్వస్థతో కన్నుమూత
- షావుకారు సినిమాతో పేరు స్థిరం

తెలుగు చిత్రపరిశ్రమలో విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యల కారణంగా శుక్రవారం ఆమె మృతి చెందారు. షావుకారు జానకి ఇటీవల తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 94 ఏళ్ల వయసులో శుక్రవారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. షావుకారు జానకి మరణంపై నడిగర్ సంఘం అధ్యక్షుడు నాజర్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. షావుకారు జానకి భౌతికకాయాన్ని శుక్రవారం సాయంత్రం 5 గంటలనుంచి తేనామ్‌పేట్‌లోని సెనోటాఫ్ రోడ్‌లో.. అభిమానులు, స్నేహితులు, చిత్ర పరిశ్రమకు చెందిన వారు నివాళులు అర్పించటం కోసం ఉంచుతామని తెలిపారు. టేకుమళ్ల జానకి 1931 డిసెంబర్ 12వ తేదీన తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రిలో జన్మించారు. విజయవారి 'షావుకారు' సినిమాతో 1950లో జానకి సినీరంగ ప్రవేశం చేశారు. మొదటి సినిమా పేరునే తన ఇంటి పేరుగా మార్చుకున్నారు. 'షావుకారు' జానకిగా పాపులర్ అయ్యారు. జానకి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 380 చిత్రాలలో నటించారు. ఆమె చివరగా 2023లో వచ్చిన 'అన్నీ మంచి శకునములే' సినిమాలో కనిపించారు.

భారతీయ చలనచిత్ర పరిశ్రమ మరో గొప్ప దిగ్గజాన్ని కోల్పోయింది. నాలుగు తరాల ప్రేక్షకులను తన అద్భుతమైన అభినయంతో మంత్రముగ్ధులను చేసారు. వయోభారంతో పాటు శ్వాసకోశ సంబంధిత అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు కొద్ది రోజుల క్రితం చెన్నైలోని కావేరి ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ ఐసీయూలో వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఆమె పరిస్థితి విషమించడంతో శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు కన్నుమూసినట్లు వైద్యులు వెల్లడించారు. ఆమె మరణవార్తతో తెలుగు, తమిళ, కన్నడ సినీ పరిశ్రమల్లో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. కేవలం నాయికగానే కాకుండా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, ప్రతినాయక ఛాయలున్న పాత్రల్లోనూ వైవిధ్యం చాటుకుని తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. కళారంగానికి ఆమె అందించిన అమూల్యమైన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2022 సంవత్సరంలో దేశ అత్యున్నత పౌర పురస్కారాలలో ఒకటైన ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' అవార్డుతో ఆమెను ఘనంగా సత్కరించింది. ఆమె మృతి పట్ల పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు.







# క్వార్టర్ ఫైనల్స్‌లో ట్రీసా జాలీ

భారత్‌కు తొలి పతకం ఖాయమైంది. భారత స్టార్ ద్వయం ట్రీసా జాలీ- గాయత్రి గోపిచంద్ క్వార్టర్ ఫైనల్?లో విజయం సాధించింది. ఈ జోడి శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్ ఫైనల్‌లో ఫైనల్‌లో చైనాకు చెందిన జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్‌పై 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించింది. దీంతో ట్రీసా- గాయత్రి జోడీకి పతకం (కనీసం కాంస్యం) ఖాయమైంది. ఈ మ్యాచ్? తొలిసెట్లో భారత ద్వయంపై చైనా జోడీ జియా యి ఫాన్, జాంగ్ షు జియాన్?దే ఆధిపత్యంగా సాగింది. ట్రీసా- గాయత్రి పోరాడినప్పటికీ ప్రత్యర్థి జోడీ దూకుడుగా ఆడి తొలి సెట్?ను 21-16తో సొంతం చేసుకుంది. అయితే రెండో సెట్?లో భారత జోడీ సూపర్ కమ్?బ్యాక్ ఇచ్చింది. ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ధనాధన్ షాట్లతో ఎటాక్?కు దిగింది. మ్యాచ్?లో నిలవాలంటే తప్పక నెగ్గాల్సిన సెట్?ను ట్రీసా- గాయత్రి ద్వయం 21-15తో సొంతం చేసుకుంది. దీంతో మ్యాచ్ ఫలితం కోసం మూడో సెట్? ఆడాల్సి వచ్చింది. అయితే ఇండియన్ షట్లర్లు అదే జోరును ప్రదర్శించారు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టి మూడ సెట్?ను 21-13 భారీ తేడాతో గెలుచుకున్నారు. మొత్తం గంటా తొమ్మిది నిమిషాల పాటు సాగిన ఆటలో 16-21, 21-15, 21-13 తేడాతో విజయం సాధించిన ట్రీసా- గాయత్రి సెమీస్?కు దూసుకెళ్లింది. దీంతో మన షట్లర్లకు కనీసం కాంస్య పతకం ఖాయమైంది. కాగా, బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్‌లో భారత్ చివరిసారిగా 2011లో పతకం సాధించింది. లండన్ వేదికగా జరిగిన ఆ పోటీలో భారత షట్లర్ జోడీ జ్వాలా గుత్తా - అశ్విని పొన్నప్ప కాంస్య పతకం గెలుచుకుంది. మళ్లీ 15ఏళ్లకు ఈ విభాగంలో భారత్ పతకం అందుకోనుంది. 2022, 2023 సంవత్సరాలలో ట్రీసా - గాయత్రి జోడీ వరుసగా ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. 2022లో కామన్వెల్త్ గేమ్స్‌లో కాంస్య పతకాన్ని కూడా గెలుచుకుంది. గతేడాది ప్రారంభంలో టాప్ 10లోకి ప్రవేశించింది. అయితే, ఈ సంవత్సరం ప్రారంభంలో ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, ఉబెర్ కప్‌కు ముందు శిక్షణ తీసుకుంటుండగా ట్రీసా చీలమండకు గాయమైంది. ప్రాక్టీస్ చేస్తుండగా ఆమె అనుకోకుండా ఆమె చీలమండ బెణికింది. దీంతో ట్రీసా రిహబిలిటేషన్?కు వెళ్లింది. గాయం నుంచి పూర్తిగా కోలుకొని ఇటీవల ఇండోనేసియా ఓపెన్?లో ఈ ద్వయం మళ్లీ బరిలోకి దిగింది. ఆపై యూఎస్ ఓపెన్, ఈ నెల ప్రారంభంలో ఫిలిప్పైన్ ఇంటర్నేషనల్ ఛాలెంజ్‌లో విజేతగా నిలిచింది. ఇప్పుడు వరల్డ్? ఛాంపియన్స్?షిప్స్?లోనూ పతకం ఖాయం చేసుకుంది.




## వందకోట్ల క్లబ్బులోకి డిసి మూవీ



టాలెంటెడ్ డైరెక్టర్ అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో, ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ ప్రధాన పాత్రలో నటించిన 'డీసీ' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించిన ఈ రొమాంటిక్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంటూ దూసుకెళ్తోంది. విడుదలైన కొద్ది రోజుల్లోనే భారీ వసూళ్లతో ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తున్న ఈ చిత్రం తాజాగా రూ. 100 కోట్ల క్లబ్‌లో చేరింది. దీంతో దర్శకుడిగా సత్తచాటిన లోకీ నటుడిగా కూడా తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. శరత్ చంద్ర చటోపాధ్యాయ క్లాసిక్ నవల 'దేవదాస్' స్ఫూర్తితో, అరుణ్ మాథేశ్వరన్ తనదైన మాస్ అండ్ రా యాక్షన్ శైలిలో తెరకెక్కించిన ఈ చిత్రం టాలీవుడ్ మరియు కోలీవుడ్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ చిత్రంలో దేవదాస్ పాత్రలో లోకేష్ కనగరాజ్ తన తొలి నటనతోనే విమర్శకుల ప్రశంసలు అందుకోగా, చంద్ర పాత్రలో వామికా గబ్బి మరియు మరో ప్రధాన పాత్రలో సంజనా కృష్ణమూర్తి నటన సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ అందించిన ఉత్కంఠభరితమైన నేపథ్య సంగీతం, ముకేష్ జి సినిమాటోగ్రఫీ, ప్రసన్న జి.కె ఎడిటింగ్ ఈ సినిమా స్థాయిని విపరీతంగా పెంచేశాయి.

## ఆదిత్యరాయ్ మూవీలో భాగ్యశ్రీభోర్సే

**వార్తలను తోసిపుచ్చిన టీ సిరిస్**



టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీ-సిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి. దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.



Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609